ప్రకాశం జిల్లా తేది:06.04.2024

**జిల్లాలోని ముండ్లమూరు మరియు మద్దిపాడు చెక్ పోస్ట్ లను ఆకస్మికంగా తనిఖీ చేసిన ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీ గరుడ్ సుమిత్ సునీల్ ఐ.పి.యస్ గారు.**

**జిల్లాకు అక్రమంగా డబ్బు, మద్యం, ఇతర వస్తువులు రానీయకుండా అడ్డుకట్ట వేయటమే లక్ష్యంగా చెక్ పోస్ట్ వద్ద నిరంతర తనిఖీలు**

**చెక్ పోస్ట్ ల వద్ద విధులు నిర్వహించే సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ పకడ్బందీగా వాహనాల తనిఖీలు**

**సరైన ఆధారాలు లేకుండా ఎవరైనా నగదు మరియు మద్యాన్ని  అక్రమంగా రవాణా చేస్తే చట్టపరమైన చర్యలు**

సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో ఎలాంటి అక్రమ మద్యం, నగదు, ప్రలోభపరిచే వస్తువులు సరఫరాకు అడ్డుకట్ట వేయటమే లక్ష్యంగా శనివారం ప్రకాశం జిల్లా ఎస్పీ గారు ముండ్లమూరు మరియు మద్దిపాడు పోలీస్ స్టేషన్ పరిధిలోని చెక్ పోస్ట్ ను ఆకస్మిక తనిఖీ చేసి అక్కడ విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి పలు సూచనలు తెలియజేసారు. అనంతరం వాహన తనిఖీలు చేసిన వాహన నమోదు చేసిన రిజిస్టర్ ను పరిశీలించారు.

ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున చెక్ పోస్టు వద్ద విధులు నిర్వహిస్తున్న  సిబ్బంది నిష్పక్షపాతంగా, పకడ్బంధీగా అప్రమత్తంగా ఉంటూ ప్రజలను ప్రలోభాలకు గురి చేయుటకు అక్రమంగా నగదు, మద్యం,  మాదకద్రవ్యాలు, బహుమతులు మొదలగునవి రవాణా కాకుండా అడ్డుకట్ట వేయాలన్నారు. తనిఖీల్లో రూ.50,000 మించి పట్టుబడిన నగదు, నగలు, మద్యం మరియు మొదలగునవి గురించి అధికారులకు తెలియపరిచి తదుపరి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు చెక్పోస్టులు కీలకంగా వ్యవహరిస్తాయని, జిల్లాలో ఏర్పాటు చేసిన చెక్ పోస్టులను పకడ్బందీగా 24x7 వాహన తనిఖీలు నిర్వహిస్తున్నామని, జిల్లాలోనికి అక్రమ మార్గంలో ఎటువంటి మద్యం, డబ్బు, ప్రజలను ప్రలోభ పెట్టే వస్తువులను జిల్లాకు రాకుండా వివిధ శాఖల సమన్వయంతో 24X7 చెక్ పోస్టు లను నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ గారు తెలిపారు.

ఎన్నికల నిబంధనల మేరకు రూ.50 వేలకు మించి నగదు తీసుకువెళ్లరాదని, పెద్ద మొత్తంలో నగదు, ఆభరణాలు ఉంటే తప్పనిసరిగా వెంట సంబంధిత పత్రాలు ఉండాలని సూచించారు. ఎన్నికల నియమావళిని అందరూ పాటిస్తూ వాహన తనిఖీలు చేస్తున్న పోలీసులకు ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. సరైన ఆధారాలు లేకుండా ఎవరైనా నగదు మరియు మద్యాన్ని అక్రమంగా సరఫరా చేస్తూ పట్టుబడితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవటం జరుగుతుందన్నారు.








ECKPOST - MUNDLAMURU P.S.

